# బహుజన రాజ్య స్థాపనే లక్ష్యం

- పేదల కష్టాలు తీరుస్తాం
- బిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



6 లో..


నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

సోమవారం 20 , నవంబర్ 2023




# నెగ్గేవరకు...తగ్గేదెలే




- ఓరేంజ్ ఎ(క)లక్షన్స్
- ఓటరు రూ(రే)టు సెప'రేటే'?
- ప్రజాస్వామ్యం లో ని(గె)లిచేది !.ఓటా నోటా!
- షూటరైన ఓటర్ నోటు వైపా ఎటు వైపు.
- నియోజకవర్గాల్లో ఓ(నో)టుజాతర
- ఓటరును శాసించనున్న నోటు.
- నిర్దేశించించనున్న ఓ(నో)టు.
- ప్రజల తీర్పుఓ(నో)టుతోనేనా ?
- లిక్విడ్ కరెన్సీకి ఉద్వాసన...
- డిజిటలైజేషన్ తో రూటు మార్చిన నోటు
- గూగుల్ పే, ఫోన్ పే లద్వారా పంపిణీ
- ఉప ఎన్నికల మాదిరి మధ్యం వరద పారనుందా?
- కాసుల వర్షం కురవనుందా.?
- ఏ అభ్యర్థికైనా పబ్లిక్ పుల్
- పోటాపోటీగా రోడ్ షోలు
- విజయం పై సందిగ్ధత
- సామాజికంగా లేకున్నా, ఆర్థికమూలాలతోనే అభ్యర్థులు బరిలోకి
- సామాజికమాధ్యమాల్లో దుమ్మెత్తి పోసుకుంటున్న అభ్యర్థులు

2 లో..

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** అసెంబ్లీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఓరేంజ్ ఎ(క)లక్షన్స్ అని విశ్లేషకులు భావిస్తున్నారు.నెగ్గే వరకు తగ్గేదెలే అంటూ అంచనాలకు మించిన ఖర్చులతో అభ్యర్థులు ఎక్కడా వెనుకంజ వేయడంలేదు.నేపథ్యంలో అభ్యర్థుల ప్రచారాలు హెూరెత్తిస్తున్నారు.

ఓరేటుతో సెపరేటు గా నామినేషన్స్ కూడా జనాలను, తరలించి బలప్రదర్శన చేసుకున్నారు.ఈ సారి ప్రజాస్వామ్యం లో నిలిచేది ఓటా,గెలిచేది నోటా అనేది చర్చనీయాంశం అయింది. ఏదిఏమైనప్పటికి నియోజక వర్గాల్లో ఓ(నో)టుజాతర జరగనుందనే అంశంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.దీనికి తోడు అభ్యర్థులు నిధులు సమకూర్చుకుని అంతా సమరానికి సిద్ధం అవుతున్నారనే వార్త దావానంలా వ్యాపించి షూటరైన ఓటరు ఎటువైపు ఉంటాడోనని ఈ ఫలితాలు మిశ్రమం గా ఉన్నాయంటూ విభిన్న రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈధఫా ఎన్నికలలో నోటు ఓటును శాసించి, ఫలితాలను నిర్దేశించించనుందనే విషయం తేటతెల్లం చేసింది.





# మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క
- దేశంలో ముస్లింల రక్షణకు పాటుపడేది కూడా ఒక్క కాంగ్రెస్ మాత్రమే
- బీఆర్ఎస్ ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్లే
- కాంగ్రెస్ తోనే సంక్షేమం, అభివృద్ధి





2 లో..

# ఎన్నికలలో వినియోగించే ఈ.వి.ఎమ్., వి.వి.ఫ్యాట్ లకు 2వ విడత రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి





5 లో..

# మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది






కొత్తగూడ నవంబర్ 19 (మేజర్ న్యూస్ (సూర్య) మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తేనే మైనారిటీలు విద్య, ఉద్యోగ, సామాజిక పరంగా అభివృద్ధి చెందుతారని ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ఇంఛార్జి లావణ్య వెంకన్న, గుమ్మడి సమ్మయ్య, వజ్జ బాలరాజు అధ్వర్యంలో కొత్తగూడ మండల కేంద్రంలో మైనార్టీలా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క కు ఘనంగా సన్మానం చేసి విజయీభవ తిలకం దిద్ది సీతక్క తో మేము సైతం అంటూ మద్దతునిచ్చారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..మైనారిటీలు, బడగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని బి ఆర్ ఎస్ ప్రభుత్వం 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ మైనారిటీలను మోసగిస్తూనే వస్తున్నారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపట్టి వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు, మైనారిటీల బడ్జెట్ను పెంచి, ప్రత్యేక మైనారిటీ సబ్-ప్లాన్ను తీసుకోవాస్తామని గతంలో మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్లేనని వారు పేర్కొన్నారు. దేశంలో ముస్లింల రక్షణకు పాటుపడేది కూడా ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. అందుకోసం కాంగ్రెస్ కు అండగా నిలవాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. పదేళ్ల పాటు అధికారమిచ్చిన పార్టీ ఏం చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు.మైనారిటీ నాయకులు ఎక్స్ వర్డ్ మెంబెర్ యాకుబ్ పాషా, గోపాలపురం యాకుబ్ పాషా, చిన్న సర్వర్, అన్వర్, మైనారిటీ మహిళలు,జడ్పీటీసీ పుల్సాం పుష్పలత శ్రీనివాస్, ఎంపీపీ విజయ రూప్ సింగ్,ప్రజా ప్రతినిధులు చల్లా నారాయణ రెడ్డి, సుంకరబోయిన మొగిలి,సర్పంచ్ మల్లెల రణధీర్, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## నెగ్గే వరకు తగ్గేదెలే

**ప్రజలకుదూరంగా,చరవాణిలకు చేరువగాఅభ్యర్థులు!**

ప్రజల తీర్పుఈ సారి ఎలా ఉంటుందోనని ఓటుతో పోటేస్తారా, నోటుకే జై కొడతారనేది చర్చనీయాంశ మైంది.ఈ సారి ఎన్నికల పరిణామాలు మారుతున్న కాలానికి అనుగుణంగా లిక్విడ్ కరెన్సీకి ఉద్వాసన పలికి డిజిటలైజేషన్ తో రూటు మార్చుకోవడంనూతన ఒరవడిని సృష్టించింది.ఉప ఎన్నికలకు మాదిరి మద్యం ఏరులై పారనుందా,లేక కాసుల వర్షం కురవనుందనేది తేలాల్సి ఉంది.బరిలో ఉన్న అభ్యర్థుల విషయానికి వస్తే ఏ పార్టీ అభ్యర్థి కైనా పబ్లిక్ పుల్ గా హాజరై జోష్ నింపుతున్న తరుణం లో పోటా పోటీగా రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. ఫలితాల అంచనాలు ఊహకంద నిరీతిలో ఉంటాయనే విషయం స్పష్టం కావడంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రజలకు దూరంగా చరవాణి లకు చేరువగా సోషల్ మీడియా ప్రచారం తో సామాజిక మాధ్యమాల్లో దుమ్మెత్తిపోసుకుంటున్నారు.రాజకీయపార్టీలు,అయిన దానిని ఆకున పెట్టుకుని,కానిది కంచాన పెట్టుకుని సమాజానికి ఏం చేయబోతున్నామనే విషయాన్ని తెలుపకుండా చేసింది గోరంత, చేయబోయేది కొండంత అంటూ గప్పాలు కొడుతూ వాస్తవికతకు భిన్నంగా,భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ సోషల్మీడియాలో విజన్ లేకుండా ఇష్టారీతిన వ్యవహరించడం,ఏది పడితే అది ప్రచారం చేయడం, మీడియాను సైతం వక్రీకరిస్తూ ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇవ్వడం ద్వారా భవిష్యత్తుకు చిల్లే పడుతుంది.

# సకల జనులకు అండగా బీజేపీ మేనిఫెస్టో



**– బీజేపీ అభ్యర్థి కంభం పాటి ప్రతాప్**

**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):** వరంగల్ సభలో అమిత్ షా విడుదల చేసిన భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టో
సకల జనులకు అండగా ఉంటుందని నర్సంపేట బీజేపీ అభ్యర్థి కంభం పాటి ప్రతాప్ అన్నారు. ఆదివారం పట్టణం బీజేపీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ బీజేపీ మేనిఫెస్టో తెలంగాణ లోని సకల జనులకు అండగా నిలుస్తుందని, ధరణి స్థానంలో మీ భూమి యాప్, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ,గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ,రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై విచారణకు కమిషన్,4 శాతం ముస్లిం రిజర్వేషన్ ఎత్తివేత,సబ్సిడీ పై విత్తనాలు,వరిపై బోనస్ ఆడబిడ్డ భరోసా పథకం కింద 21 యేళ్లు వచ్చే సరికి 2 లక్షల రూపాయలు,ఉజ్వల లబ్ధిదారులకు ఉచితంగా నాలుగు సిలిండర్లు, మహిళ రైతు కార్పొరేషన్ ఏర్పాటు,ఫీజుల నియంత్రణ నిరంతర పర్యవేక్షణ,బడ్జెట్ స్కూల్స్ కు పన్ను మినహాయింపుల,ప్రతి జిల్లా కేంద్రంలో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లు,నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ,ఇండస్ట్రియల్ కారిడార్ ల ఏర్పాటు, పి ఆర్ సీ పై రివ్యూ,ప్రతి 5సంవత్సరాలకు ఓ సారి పి ఆర్ సీ,జీఓ 317 పై పునః సమీక్ష,గల్ఫ్ దేశాల్లో తెలంగాణ భవన్ లు, 5 ఏళ్ల కు లక్ష కోట్ల తో బీసీ అభివృద్ధి నిధి,రోహింగ్యాలు, అక్రమ వలస దారులనీ పంపించి వేస్తాం, తెలంగాణలో ఉమ్మడి పౌర స్మృతి అమలు, అన్ని పంటలకు పంట భీమా భీమా సొమ్ము ను రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తుంది,5 ఏళ్లలో మహిళలకి ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో 10 లక్షల ఉద్యోగాలు,వృద్దులకు కాశీ, అయోధ్య లకు ఉచిత ప్రయాణం లాంటి పథకాలు అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, నెక్కొండ ఓబీసీ నాయకులు అంబాల రాంగోపాల్, గడ్డం ఆంజనేయులు సీనియర్ నాయకులు తడకా అశోక్, బుర్రి ఉమాశంకర్ ,నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, ఖానాపూర్ అధ్యక్షులు రాబోతు రాజు యాదవ్, నల్లబెల్లి అధ్యక్షులు రేవూరి నరసింహారెడ్డి, నెక్కొండ అధ్యక్షులు సురేష్, నర్సంపేట రూరల్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, చెన్నారావుపేట అధ్యక్షులు దామరుప్పల శేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ సమాచార స్లీప్ లు బి.ఎల్.ఓ ల ద్వారా ఓటర్లకు పంపిణీ




**జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రాలి**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్19 మేజర్ న్యూస్:భూపాలపల్లి (108) శాసనసభ నియోజకవర్గం పరిధిలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ) ద్వారా ఓటర్ సమాచార చీటీల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పట్టణంలోని అన్ని వార్డులతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనీ బీఎల్ఓ లకు ఓటర్ సమాచార స్లీప్ లు అందజేయడం జరుగుతుందని, పోలింగ్ కు ముందుగానే ప్రతి ఓటరుకు సంబంధించిన పోల్ చీటీలు అందజేస్తామని తెలిపారు.ప్రతి పోల్ స్లిప్ పై భారత ఎన్నికల సంఘం బార్ కోడ్ ముద్రించి ఉంటుందన్నారు. దాన్ని స్కాన్ చేస్తే పోలింగ్ కేంద్రం పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మొత్తం 317 పోలింగ్ కేంద్రాల పరిధి లో ఇప్పటి వరకు 2,73,633 స్లిప్పులకు గాను 1,55,426 స్లీప్ లు 56.8 శాతం పంపిణీ జరిగిందని మిగిలినవి రెండు,మూడు రోజుల్లో స్లిప్ ల పంపిణీ చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు.ఈ చీటీతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 15 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని తీసుకుని ఓటర్లు ఈ నెల 30న జరిగే పోలింగ్ కేంద్రానికి ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటలోపు వెళ్లి తమ అమూల్యమైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**– చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):**

పట్టణం లోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 106 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంకోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకురాలని,ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేసి ప్రతి పేదవాడికి అండగా నిలబడిన గొప్పనేత ఇందిరాగాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు మహిళా నాయకురాలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వచ్చాక బీసీ అభ్యర్థి సీఎం



## రవీందర్ నాయక్

**గార్ల నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)**

భారతీయ జనతా పార్టీ కేంద్ర శాఖ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రవేశపెట్టిన బిజెపి మేనిఫెస్టో తెలంగాణను కరప్షన్ నుండి విముక్తి చేసే మేనిఫెస్టో అని ఇల్లందు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధారావత్ రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక భారతీయ జనతా పార్టీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు జస్వంత్ ఠాకూర్ అధ్యక్షత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి అణిచివేత పై కమిషన్ వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. బిజెపి మ్యానిఫెస్టోలోని అంశాలైన పెట్రోల్ డీజిల్ పై వ్యాట్ తగ్గింపు ఉంటుందని ధరణి స్థానంలో మీ భూమి అనే యాప్ అందుబాటులోకి తీసుకొస్తుందని ఎస్సీల వర్గీకరణ చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ఆరాధ్య దైవమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువస్తుందని రైతులు పండించిన వరి పంటకు మూడువేల ఒక వంద రూపాయలు మద్దతు ధర కల్పిస్తుందని మేనిఫెస్టోలోని పలు అంశాలను క్లుప్తంగా తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి సీఎం అవుతారని అన్నారు. 30వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని ఇల్లందు నియోజకవర్గంలో తాను గెలిచిన తర్వాత గిరిజన గిరిజనేతరుల మధ్య స్నేహభావాన్ని తీసుకొస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షులు కార్యదర్శి విమల్ కుమార్ జైన్ జిల్లా నాయకులు తోడేటి నాగరాజ్ మండల ఉపాధ్యక్షుడు దేవా కత్తి రాజేష్ మండల నాయకులు బుచ్చిబాబు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి మండలాన్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత మాది

**- శాసనసభ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్**
**-కేసీఆర్ హయాంలో గ్రామాల రూప రేఖలు మారిపోయాయి**
**-కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరెంటు పోయి జీవితాలు ఆగం అవుతాయి**



**ఇనుగుర్తి నవంబర్ 19 మేజర్ న్యూస్( సూర్య):** ఇనుగుర్తి మండల కేంద్రంలో అయ్యగారి పెల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అయ్యగారి పెల్లి గ్రామ సర్పంచ్ మామిడి శోభన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసిఆర్ నాయకత్వం దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా కేసీఆర్ అన్ని విధాల వినూత్న పథకాల ప్రవేశ పెట్టడమే గాక విజయవంతంగా అమలు చేశారని అలాంటి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీని తప్పకుండా మూడోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని లేకపోతే మనమే తీవ్రంగా నష్టపోతామని తెలిపార. మానుకోటలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ మూడోసారి గెలిపించుకోవాలని రాష్ట్రంలో మన ప్రభుత్వం వస్తుందని, మానకోటలో కూడా మన అభ్యర్థిని గెలిపించుకుంటే మానుకోటను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. కార్యకర్తలు మరింతగా శ్రమించే ప్రభుత్వం పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై అధిక ఓట్లు పడేలా చూడాలన్నారు. మానుకోట నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలు, గ్రామాలు, అభివృద్ధి కోసం కోట్ల రూపాయల మంజూరు చేశారన్నారు. మహిళా సంక్షేమ పథకాలు అమలు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. అధికారంలోకి వస్తే అర్హులైన ప్రతి మహిళకు రూ. 3 వేల రూపాయలు,సౌభాగ్య లక్ష్మి, గ్యాస్ సిలిండర్ రూ. 400, పేద కుటుంబాలకు ఎంతో భరోసా అని అన్నారు. కావున ప్రజలంతా ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. మూడోసారి ప్రజాసేవ చేయడానికి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఇనుగుర్తి మండల ఎన్నికల ఇన్చార్జ్ హరీష్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, చేనేతండ సర్పంచ్ హరిచంద్– అరుణ, రాము నాయక్, అయ్యగారి పెల్లి ఎంపిటిసి మాలోత్ మంగ్య మంజుల, ఇనుగుర్తి గ్రామ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ మాలోత్ మంగ్య, ఇనుగుర్తి గ్రామ ఉపసర్పంచ్ గుంద్రపల్లి దేవేందర్, ఇనుగుర్తి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, సీనియర్ నాయకులు గుంద్రపల్లి శీను, లింగాలపు శ్రీను, పప్పుల వెంకన్న, నవనందుల శ్రీను, మామిడి కిరణ్, వీరన్న, ప్రభాకర్, యూత్ నాయకులు, బీఆర్ఎస్ వార్డ్ మెంబర్స్, గ్రామ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి రానుంది కాంగ్రెస్ ప్రభుత్వమే

**ఇనుగుర్తి నవంబర్19 మేజర్ న్యూస్ ( సూర్య):**

ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఆరు పథకాలు గడపగడపకు చేరేలాగా ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది. గ్రామ పార్టీఅధ్యక్షుడు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మీ అమూల్యమైన ఓటు మురళీ నాయక్ వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఆదివారం కోమటిపల్లి బొడ్రాయి వీధిలో నాయకుల సారథ్యంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రతి పేద గుండెలో కాంగ్రెస్ అనే నినాదంతో చేరాలని ప్రచారం నిర్వహించారు.



# ఈ నెల 20 న కేసముద్రం టౌన్ లో శంకరన్న ప్రచారం..

**మోహన్ టాకీస్ నుండి ర్యాలీ..**

**బీఆర్ ఎస్ సత్తా చాటాలి..**

**పార్టీ టౌన్ అధ్యక్షుడు వీరు నాయక్..**

**కేసముద్రం,నవంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య):**



ఈ నెల 20 వ తేదీన (సోమవారం) సాయంత్రం 4 గంటలకు కేసముద్రం టౌన్ లోని మోహన్ టాకీస్ నుండి అంబెడ్కర్ సెంటర్ ఇంటింట ప్రచారం లో కేసీఆర్ మెచ్చిన నాయకుడు, మానుకోట జిల్లా సాధకులు,బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొననున్నట్లు బారాస టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ తెలిపారు. మండల బీఆర్ ఎస్ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు,టౌన్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు,శంకరన్న అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఎన్నికల ఇంటింట ప్రచారం కార్యక్రమాన్ని విజవంతం చేయగలరని గుగులోత్ వీరు నాయక్ కోరారు.

# వరికుప్పకు నిప్పు పెట్టిన దుండగులు

**ఎకరం వరికుప్ప పూర్తిగా దగ్ధం**


**85 వేలు నష్టం జరిగింది**



గంగారం మేజర్ న్యూస్ సూర్య నవంబర్ : గంగారం మండల కేంద్రంలో సిడ్డబాయిన సుమలత కు చెందిన ఎకరం వారికుప్పకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టి దగ్ధం చేశారు.గంగారం మండల కేంద్రంలో సిద్దబాయిన సుమలత తన తల్లదండ్రులిచ్చిన ఎకరం పొలం లో వ్యవసాయం చేసుకుంటుంది. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ఆ పొలం లో వరిపంట వేసింది. పంట చివరి దశకు రాగానే శనివారం కుప్ప వేసుకొంది. మరుసటి రోజు ఉదయమే మీ వరుకుప్ప కు ఎవరో నిప్పంటించారు. అని సమాచారం ఇవ్వడం తో వెళ్లి చూడగా వరిక్కుప్ప పూర్తిగా కాలిపోయింది. నష్టం రూ. 85 వేలు ఉన్నట్లు స్థానికులు అంటున్నారు. ఇదిలా ఉండగా వీరి మొక్కజొన్న కంకులు కప్పకు కూడా నిప్పంచినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా సుమలత కు భర్త కృష్ణ కు మధ్య గొడవలు జరుగుతున్నాయని తెలిసింది. భర్త కృష్ణ ఏమైనా నిప్పంటించాడు. అని అనుమానిస్తున్నారు.

# ఘనంగా మల్లన్నస్వామి ఆలయ విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభం ఆరోహణ

**సీరోల్ నవంబర్ 19: మేజర్ న్యూస్ (సూర్య)**



మండల పరిధిలోని ఉమ్మడి నల్లెల్ల గ్రామంలో పరిధిలోని నల్లెల్ల గాజతండా,టేకులతండా పరిధిలో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయం లో విగ్రహాల ప్రతిష్ట ధ్వజస్తంభం ఆరోహణ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, ఆడబిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని గత రాత్రి ధ్వజస్తంభనికి ఆడబిడ్డలు అందరూ కలిసి నీళ్ళు పోసి స్వాగతం పలికారు. అనంతరం ఈ రోజు ఉదయం విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభం ఆరోహణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి లింగస్వామి, ప్రతిష్టపాన అర్చకులు అశోకచార్యులు,ఆలయ స్థల నిర్మాణ దాతలు బండి వంశస్థులు వివిధ గ్రామాల నుంచి భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. విగ్రహ ప్రతిష్ట అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# కరీమాబాద్ లో జన జాతర

-నన్నపునేని ప్రచారానికి విశేష సంఖ్యలో హాజరైన జనం..
జాతరను తలపించిన ర్యాలీ..
-అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే కెసిఆర్ మళ్ళీ రావాలి..
- కాంగ్రెస్ ని నమ్మితే మళ్ళీ చీకట్లే...
-3గంటల కరెంటన్న కాంగ్రెస్ను నమ్ముతారా... 24గంటల కరెంటు ఇస్తున్న కెసిఆర్ కు ఓటేద్దామా.
- అభివృద్ధిని చూసి ఓటేయండి...
-వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్...





**వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య)**వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ 32వ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి డప్పు చప్పులతో పూలు జల్లుతో ఎమ్మెల్యే నరేందర్ కు ఘన స్వాగతం పలికారు.వాడవాడనా మహిళలు బొట్టు పెట్టి పెద్ద ఎత్తున ఆశీర్వదించారు.కరీమాబాద్ సుభాష్ విగ్రహం వద్ద మొదలైన ప్రచారం ఎస్ఆర్ఆర్ తోట జంక్షన్,గుడిసె బడి సర్కిల్,భగత్ సింగ్ నగర్,జ్యోతి కాలనీ, బిరన్నకుంట, దసరా రోడ్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతథులుగా ఎంపి పసునూరి దయాకర్,డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిం మసూద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని మాట్లాడుతూ...వరంగల్ తూర్పు నియోజకవర్గం అంటేనే 90 శాతం నిరుపేదలు ఉండే ప్రాంతం గత పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరిస్తే నేను భుజాన ఎత్తుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నాను.కాంగ్రెస్ అభ్యర్థికి గతంలో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాం మరి వారు చేసిన అభివృద్ధి ఎక్కడుంది వంచనగిరి వర్ధన్నపేటలో మకాం వేసేవారికి వరంగల్ తూర్పు నియోజకవర్గ గోసలు ఎం తెలుస్తాయి.కరోనా కష్టకాలంలో తోడుగా లేనివారు నేడు మన అభివృద్ధికి ఏం సహకరిస్తారు.మీ కష్టాల్లో నేనున్న,వరదలు వస్తే నేనున్నా, కరోనాలో నేనున్నా,మీకు ఆపద వచ్చిన ప్రతిసారి మీకు అండగా ఉన్న,నిరంతరం ప్రజల్లో ఉన్నాఈ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు ప్రజల్లో లేరు,మన ఆపతిలో లేరు ఎప్పుడు మనకు కనిపించలేదు కానీ నేడు ఎన్నికలు వస్తున్నాయని వస్తున్నారు.ఆలోచించి నిర్ణయం తీసుకోండి.అభివృద్ధి చేస్తున్న నన్ను ఆశీర్వదించండి.4100కోట్ల అభివృద్ధి పనులు మీ కళ్ళముందు ఉన్నాయి,మీ రోడ్లు మోరీలు తలతలా మెరుస్తున్నాయి.ఎన్నికల అనంతరం మహిళలకు నెలకు 3వేలు భృతి అందిస్తాం, 400వందలకు గ్యాస్,ప్రతి ఒక్కరికి బీమా, సన్నబియ్యం,ఆరోగ్య శ్రీ ద్వారా 15లక్షల వరకు వైద్యం,ముసలవ్వలకు, వికలాంగులకు పెన్షన్ పెంపు ఇలా పేదలను ఆదుకునే విదంగా కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారు.కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి మరింత సేవ చేస్తా.ఈ సందర్భంగా ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆరే తెలంగాణకు శ్రీ రామ రక్ష అని కేసీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండమైన తెలంగాణలో అభివృద్ధి,సంక్షేమ పాలన నడుస్తుందని కాంగ్రెస్ వాళ్ళని నమ్మితే మళ్ళీ పాత రోజులు వస్తాయి రైతులు నీళ్ల కోసం కరెంట్ కోసం గోస పడాలి ప్రతి ఇంటికి మంచి నీరు ఇచ్చిన ఘనుడు కేసీఆర్, వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే నన్నపునేని గొప్పగా అభివృద్ధి చేసారు ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు నరేందర్.మరోమారు నరేందర్ ను ఆశీర్వదించండి అండగా ఉంటారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ రవి,ఎన్నికల ఇంచార్జ్ నాగపూరి కల్పన సంజయ్ బాబు,కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్,డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్,వివిధ డివిజన్ల అధ్యక్షులు,మండ శ్యాం,ఎంఏ జబ్బార్,వెల్ది శివమూర్తి,బత్తుల కుమార్,పరదేశి రాజేష్,సింగరి రాజుకుమార్, మహిళ అధ్యక్షురాలు పద్మ,బూత్ కన్వీనర్లు తరాల రాజమని,సువర్ణ కళావతి,జయం మహేష్,బత్తిని సంతోష్,సతీష్,కొండ రాజు,కొండ సూరి,బుదారపు హరి,యూత్ అధ్యక్షుడు గౌడ సందీప్,మండ సాగర్,గోగికార్ రవీందర్, సత్యనారాయణ, రేణుక, క్రాంతి, తల్లపెల్లి శివ,శోభన్ బాబు, బ్రహ్మమ్, యాదగిరి, గిరి,శ్రీను, కవిత,బొల్లు సునీల్, సతీష్, అన్వేష్, నుక రమేష్, దస్తగిరి, శ్యామ్,అక్రమ్,అమీర్,శంకర్,భిక్షపతి అదుపు జగన్,పులి వేంకటేశ్, పొగాకు చిరంజీవి,బత్తిని రేవంత్ ముఖ్య నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు..

## కాపుసార అమ్మకం దారులపై పస్రా ఎస్సై ఉక్కుపాదం

### ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదృతంగా తనిఖీలు

**గోవిందరావుపేట, నవంబర్ 19 (మేజర్ న్యూస్ సూర్య)**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పసర పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. కాపుసారాయి, బెల్ట్ షాపులపై దసరా ఎస్సై షేక్ మస్తాన్ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం చలువాయి,



బుస్సాపూర్ గ్రామాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో చల్వాయి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలతో పాటు బుసాపూర్ గ్రామానికి చెందిన మరో ఇద్దరు మహిళల దగ్గర కాపు సారా నిల్వలు గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేశారు. కాగా అసంఘటిత కార్యక్రమాలు చేపట్టిన, అసత్య ప్రచారాలు చేసిన, కాపు సారాయి అమ్మకం చేసిన చట్టపరంగా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు.

## కోర్టు అభివృద్ధి పనుల ప్రారంభం

- ప్రారంభించిన హైకోర్టు జడ్జీలు నగేష్, భీమ పాక,రాజేశ్వరరావు



**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):** జిల్లా కోర్టులో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర హైకోర్టు జడ్జీలు నగేష్, భీమపాక, ఎన్. రాజేశ్వరరావు లతో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ కలిసి ప్రారంభించారు.అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్, న్యాయవాదులు పాటిల్ పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అండగా ఉంటా

### స్థానికేతులను మీ ఓట్లతో తరిమి కొట్టండి

### ఇంటింట ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



జనగామ ప్రతినిధి నవంబర్ 19 మేజర్ న్యూస్( సూర్య): జనగామ పట్టణం 7వవార్డు, 8వవార్డు, 9వ వార్డు లో గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించిన జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అనంతరం బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్థానికులైన నిన్న మీ ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు స్థానికేతరులు మీ ఓట్లతో తరిమికొట్టాలని కోరారు, కొత్తగా పెళ్లయిన మహిళలకు లక్షలతో పాటు తులంబంగారం ఇల్లు లేని పేదలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల సాయం.ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు సాగుకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్, అన్ని ప్రధాన పంటలకు సమగ్ర పంటల భీమాఎస్సీ కుటుంబాలకు 12 లక్షల వరకు ఆర్థిక సాయం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లలు,అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగల భర్తీ,ఎస్టీ కార్పొరేషన్లు ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షలు ఆర్థిక సాయం,ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షల పెంపు,ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్య భరోసా కార్డుబీడీ కార్మికులకు జీవిత బీమా ఈఎస్ఐ వర్తింపు,స్వయం సహాయక బృందాలకు పావలా వడ్డీతో 10 లక్షల రుణం, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు 5 లక్షల సాయంజర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఆరోగ్య భీమా, ఇంటి స్థలాలు,తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేత,తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలము,ఆరు నెలల్లో మెగా డీఎస్సీ అమలు చేస్తాము అని తెలిపారు,ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చరాబుడ్ల దయాకర్ రెడ్డి, వడ్లకొండ %బాజూ% డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్,9%ష్ట్ర% వార్డు కౌన్సిలర్ ముస్త్యాల చందర్, 6%ష్ట్ర%వార్డు కౌన్సిలర్ వంగాల కళ్యాణి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు జామాల్ షరీఫ్, యం.డి గౌస్, తోట సత్యం ,యం.డి ముజ్జు, తాటి కనుక స్వామి 9%ష్ట్ర% వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మునిబేగం , కడారు ప్రవీణ్, దిలీప్, మంజుల, చేనోజు విజయ లక్ష్మి, గందమల్ల కమలాకర్,మోతే జనార్దన్, పాముకుంట్ల మణిదిప్, అసిఫ్, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలలో వినియోగించే ఈ.వి.ఎమ్., వి.వి.ప్యాట్ లకు 2వ విడత రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి




**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక మహబూబాబాద్ ప్రతినిధి, నవంబరు 19,మేజర్ న్యూస్(సూర్య):**
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 101- డోర్నకల్ నియోజకవర్గం, 102- మహబూబాబాద్ నియోజకవర్గాలలో జరుగునున్న ఎన్నికల సందర్భంగా ఈ.వి.ఎం.లు, వి.వి.ఫ్యాట్ లకు 2వ విడత రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఆదివారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఇరా సింఘాల్, ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబు రాయ సమక్షంలో అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి 101-డోర్నకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, 102- మహబూబాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల పరిధిలో ఎన్నికలలో ఏర్పాటు చేసే ఈ.వి. ఎమ్. లు, వి.వి.ఫ్యాట్ లపై రాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా జిల్లాలోని 539 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా డోర్నకల్



నియోజకవర్గంలో 256, మహబూబాబాద్ నియోజకవర్గంలో 283 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు రెండు నియోజకవర్గాలలో 26 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారి వివరించారు.డోర్నకల్ నియోజకవర్గ పోలింగ్కు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంగా మరిపెడలోని సెయింట్ ఆగ స్టీన్ స్కూల్లో ఏర్పాటు చేశామని, అలాగే మహబూబాబాద్ నియోజకవర్గ పోలింగ్ కు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో ఏర్పాటు చేశామన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో 32 రూట్లు ఉండగా మహబూబాబాద్ నియోజకవర్గంలో 32 రూట్లు ఏర్పాటు చేశామన్నారు. రూట్ ఆఫీసర్గా సెక్టోరల్ అధికారులు ఉంటారని ప్రతి సెక్టోరల్ అధికారి పరిధిలో 3 నుండి 4 పోలింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు. ఈ పోలింగ్ కేంద్రాలన్నీ రెండు లేక మూడు కిలోమీటర్ల పరిధిలోనే ఉంటాయని ప్రతి నియోజకవర్గంలో మొబైల్ గా 32 మంది సెక్టార్ అధికారులు అందుబాటులో ఉంటూ పర్యటిస్తూ ఉంటారని వీరి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు సిద్ధంగా ఉంటాయని పోలింగ్ కు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు.101-డోర్నకల్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు 14 మందితో నోటా కలిపి 15 మంది గా బ్యాలెట్ సంఖ్యను చెప్పారు. అందుకుగాను డోర్నకల్ నియోజకవర్గంలోని 256 పోలింగ్ కేంద్రాలకు 125 శాతంగా 320 కంట్రోల్ యూనిట్లు మరో 320 బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని దాంతో పాటుగా 140 శాతంగా 358 వివి ప్యాట్లు ఏర్పాటు చేశామన్నారు. 102-మహబూబాబాద్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు 12మందితో నోటా కలిపి 13 గా బ్యాలెట్ సంఖ్యను చెప్పారు. అందుకుగాను నియోజకవర్గంలోని 283 పోలింగ్ స్టేషన్లకు 125 శాతం చొప్పున 353 కంట్రోల్ యూనిట్లు మరో 353 బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని దాంతో పాటుగా 140 శాతంగా 396 వివి ప్యాట్లు ఏర్పాటు చేశామన్నారు.30 తేదీ తిరిగి ఫాట్లను మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లో పోలింగ్ సామాగ్రితో పాటు అప్పగించాల్సి ఉంటుందన్నారు. ఈ సమీక్షలో డోర్నకల్ రిటర్నింగ్ అధికారి నరసింహారావు,మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారి అలివేలు, నోడల్ అధికారులు ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు వెల్లువ

**- 12వ డివిజన్ లోని వివిధ కాలనీలు ఏకగ్రీవ తీర్మానం..**

**- ఎమ్మెల్యే నరేందర్ ఎంపీ పసునూరి దయాకర్ కు తీర్మాన పత్రాలు అందజేత..**

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ కు రోజు రోజుకు జనాదరణ గొప్పగా పెరుగుతుంది.నియోజకవర్గంలో ఉన్న కాలనీలన్నీ గొప్పగా అభివృద్ధి చేసి తమకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే నరేందర్ కి ఓటేస్తామంటూ నినదీస్తూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు.తాజాగా 12వ డివిజన్ లోని కట్ట మైసమ్మ పరపతి సంఘం,స్నేహ నగర్, వీవర్స్ కాలనీ, ఉమ్మడి డాక్టర్స్ కాలనీ అనుబంధ కాలనీలన్నీ ముకుమ్మడిగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసి నేడు దేశాయిపేటలో ఎంపీ పసునూరి దయాకర్,ఎమ్మెల్యే నరేందర్ కు ఆమోద పత్రాలు అందజేసి తమ మద్దతును ప్రకటించారు.రాబోయే ఎన్నికల్లో కారు కేసీఆర్ ఎమ్మెల్యే నరేందర్ గెలుపుకై వారు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు.తదనంతరం 20వ డివిజన్ నుండి పలువురు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, డివిజన్ ఎన్నికల ఇంచార్జ్ ఏలగం శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు సోల రాజు,బిఆర్ఎస్ యూత్ నాయకులు రామ్కీ యాదవ్, స్నేహ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుర్రం చంద్రశేఖర్, ఉమ్మడి డాక్టర్స్ కాలనీ అధ్యక్షులు కాశెట్టి వేణు,వివర్స్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్, మైసమ్మ పరపతి సంఘం అధ్యక్షులు యతీరాజు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



### దోపిడి పాలన అంతం చేద్దాం.. తెలంగాణను రక్షించుకుందాం... తెలంగాణ ఉద్యమకారుల వేదిక పిలుపు

గోవిందరావుపేట, నవంబర్ 19 (మేజర్ న్యూస్ సూర్య)
దోపిడి పాలనను అంతం చేసి తెలంగాణను రక్షించుకుందామని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడిపోయిన తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో రెండు దశాబ్దాల ప్రజల పోరాటం, ప్రాణాలను త్యాగం చేసిన యువకులు, సబ్బండ వర్గాల సహాయ నిరాకరణతో సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ కు అధికారం అప్పగిస్తే సీమాంధ్ర దోపిడీని మించిన దోపిడీకి పాల్పడి, తెలంగాణ సమాజాన్ని, నిరుద్యోగులను వంచించి వారి త్యాగాలను అపహాస్యం చేసిన కెసిఆర్ ను ఓడించి తెలంగాణను రక్షించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు సోమ రామమూర్తి, చింతకింది కుమారస్వామి, సాయిని నరేందర్, చాపర్తి కుమార్ గాడ్గే పిలుపునిచ్చారు. కెసిఆర్ దుష్ట పాలన అంతం చేసి తెలంగాణను రక్షించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆదివారం ములుగు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాలు పంచి గోవిందరావుపేట మండలం పసరా గ్రామంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ, నాయకులు చింత క్రాంతి, ఈక జగ్గారావు, రాంబాబు, పులుగుజ్జు వెంకన్న, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రస్పూత్ సీతారాం నాయక్, బూక్యా రాజు తదతరులు పాల్గొన్నారు.



## -భవిష్యత్ తరాల బాగుపడాలనేది నా సంకల్పం



**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్...**

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోట లో పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో పద్మశాలి పరపతి సంఘం ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా ఎంపీ పసునూరి దయాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పద్మశాలి పరపతి సంఘం సభ్యులు సుమారు 650 కుటుంబాలు ఏకగ్రీవంగా ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ మాట్లాడుతూ..వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 4100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.గత పాలకులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా అడ్డుకున్నారు కానీ నేను ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని సంకల్పంతో ఎక్కడికక్కడ డివిజన్లో అభివృద్ధి పనులను చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడం జరిగింది.పద్మశాలి కమ్యూనిటీకి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి వారికి అభివృద్ధికి తోడ్పాటున అందించా పద్మశాలి కమ్యూనిటీ హాల్ కు 35 లక్షల నిధులను కేటాయించి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి పూనుకోవడం జరిగింది.ఎన్నికల అనంతరం ఈ భవనానికి మరిన్ని నిధులు కేటాయిస్తాను.గత పాలకులు ఆజాంజాయి మిల్ అమ్ముకుంటే పెద్ద మనసుతో కేసీఆర్ మనకు అందుబాటులో మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేశారు అందులో ఇప్పటికే మూడు కంపెనీలు నెలకొల్పడం జరిగింది మన తూర్పు నియోజకవర్గ బిడ్డలకు ఉపాధి అవకాశం కలుగుతుంది భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతోనే నేను రాజకీయాల్లో ఉన్నాను ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో రెండు కంపెనీలు నెలకొల్పి మన బిడ్డలకు ఉపాధి కల్పించే దిశగా సాగుతున్నాను.నేడు మూకుమ్మడిగా నాకు మద్దతు తెలిపి ఏకగ్రీవ తీర్మానం చేసిన పద్మశాలి కుల పెద్దలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు మీ ఆశీస్సులతో మరోమారు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతాను.రానున్న ఎన్నికల్లో మీతో పాటుగా పెద్ద ఎత్తున కారు గుర్తుకు ఓట్లు వేయించి నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, రెండవ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మరవి, డివిజన్ అధ్యక్షులు మీరిపల్లి వినయ్,కూడా డైరెక్టర్ మోడం ప్రవీణ్, పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ గంజి సదానందం సాంబయ్య ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## సమిష్టిగా పోరాడి కేసీఆర్ ను గద్దె దించాలి

**భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సత్యనారాయణ రావు ను గెలిపించండి**

**తెలంగాణ జన సమితి టీజేఎస్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరామ్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 19 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించేందుకు అందరూ ఏకమై ముఖ్యమంత్రి కేసీఆర్ ను గద్దె దింపాలని టీజేఎఫ్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం రాత్రి భూపాలపల్లి టీజేఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మా పూర్తి మద్దతు ఇచ్చి భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం పనిచేయాలనితెలంగాణ జన సమితి చీఫ్ ప్రొఫెసర్ కోదండరాంలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు, రావి నరసింహారెడ్డి వైయస్ఆర్టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నరేందర్ కు మద్దతుగా కైకట్టి కదిలిన వరంగల్ తూర్పు యువత..





**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని**
**-బరిగిసి గెలుస్తాం...గిరిగిసి 50వేల మెజారిటీ సాదిస్తాం..**
**-ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్.**



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ తూర్పు నియోజకవర్గ యువత అంతా పెద్ద ఎత్తున ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోచంమైదాన్ జంక్షన్ లో ఎమ్మెల్యే టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపనేని నరేందర్ కు ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైకులతో దేశాయిపేట కేఆర్ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా యువత అంతా క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఎమ్మెల్యే నరేందర్ ను సత్కరించారు.ఈ సందర్భంగా 22వ డివిజన్ యూత్ నాయకుడు శ్రీమంతు, వారి మిత్ర బృందం కేఆర్ గార్డెన్లో లో ఏర్పాటు చేసిన యూత్ సమావేశానికి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి నన్నపునేని నరేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, డివిజన్ నాయకత్వం సంయుక్తంగా ఏర్పాటు చేసిన చేరికల కార్యాలయంలో వివిద పార్టీల నుండి సుమారు 400వందల మంది యువత ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ వారందరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...1947లో స్వాతంత్రం వస్తే 1955 లో మన వరంగల్ రోడ్లు వేశారు అనంతరం ఏ ఒక్క నాయకుడుపట్టించుకోలేదు ఆ తరవాత రోడ్డు ఏర్పాటు జరిగింది అంటే అది కేవలం నేను మాత్రమే వేసాను.కాంగ్రెస్ పార్టీ 55సంవత్సరాలు పరిపాలించింది కానీ ఈ ప్రాంతాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదు.రజాకార్ల ఏర్పాటు చేసిన అజాంజాహి మిల్స్ అమ్ముకున్న చరిత్ర కాంగ్రెస్ ది మనకు ఉపాది లేక కూరగాయల మార్కెట్,బట్టల బజార్ ఇతర ప్రాంతాల్లో పని చేసుకుంటున్నాం తొడలు కొట్టేవాళ్ళు మీసాలు తిప్పే వాళు ళ్ళ కాదు...అభివృద్ధి ఉపాది కల్పించే నాయకులు కావాలి.ఈ నియోజకవర్గాన పేదల మధ్య కలెక్టరేట్,ఇంటిగ్రేటెడ్ మార్కెట్, హాస్పిటల్,మంచి రోడ్లు,బస్ స్టేషన్ ఇలా అభివృద్ధి చేస్తున్నరాబోవు తరాలు బాగుపడాలనే సంకల్పంతో నేను పని చేస్తున్న మన నియోజకవర్గంలో రెండు ఊసరవెళ్ళులు తిరుగుతున్నాయి.అధికార దాహంతో ఒకరు,ఇంట్లో వాళ్ళు అడిగితే మరొకరు ఎమ్మెల్యే కావాలని అనుకుంటున్నారు కానీ నేను ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే అవ్వాలనుకుంటున్నా ఓట్లకోసం వంచనగిరి వర్ధన్నపేట పేట నుండి నేను రాలేదు పక్కా లోకల్ నేనుకూరగాయల మార్కెట్లో పిలిచి లైసెన్స్ అందించిన చరిత్ర నాది.పోయిన ఐదేండ్లు కాంగ్రెస్ వాళ్లకు తొడలు కొట్టి మీసాలు తిప్పుడే సరిపోయింది తప్ప అభివృద్ధి చేతకాలేదు.నియోజకవర్గంలో ఉన్న 90శాతం నిరుపేదలను కాపాడుకునే జిమ్మేదారినాది.ఉపాది కల్పన కోసం కేటీఆర్ ని కోరాము ఎన్నికల అనంతరం ఆ దిశగా సాగుతాం.ఖిలా వరంగల్ ను టూరిస్ట్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నాం.నేను నామినేషన్ వేస్తే 40వేల మంది వచ్చారు రాహుల్ గాంధీ వస్తే 5వేలు రాలే అది మీ కెపబులిటిఅన్నింటికీ రెడీగా ఉండండి మీ లెక్క తేల్చుతాం.నా జీవితం తెరిచిన పుస్తకం రాజకీయాలు చేయడం కాదు ప్రాంత అభివృద్ధి ముఖ్యం.కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్ బస్వరాజు కుమార్,ఏనమాముల మార్కెట్ మాజీ చేర్మెన్ తుమికి రమేష్ బాబు,22వ డివిజన్ ఇంచార్జ్ మావూరపు గీత విజయ్ భాస్కర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు యేలుగం శ్రీనివాస్,యూత్ నాయకులు,ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# బహుజన రాజ్య స్థాపనే లక్ష్యం

**- పేదల కష్టాలు తీరుస్తాం**

**- బిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**







**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):** బహుజన రాజ్య స్థాపన ద్వారానే పేదల కష్టాలు తీరుతాయని బిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా జరిగిన ర్యాలీ లో పాల్గొని ఆయన మాట్లాడుతూ నర్సంపేట బిఎస్పి అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ ఏనుగు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బహుజన రాజ్య స్థాపన నర్సంపేట నుండి ప్రారంభం అవుతుందని,పేదలు కూడా ఆర్థికంగా ఎదగాలని ,కోలాటాలు ఆడే మహిళలకు కంప్యూటర్ నేర్పిస్తామన్నారు. డప్పు కళాకారులకు బెంజ్ కార్ల లో తిరిగే రోజులు వస్తాయన్నారు. అగ్రవర్ణ రెడ్డి పాలకులకు ఓటమి తప్పదని అన్నారు.పేద ,కార్మిక,రైతు, మహిళలకు ఇంటికి ఒక వాషింగ్ మిషన్ ఇచ్చి మీ పని భారం తగ్గే విధంగా చేస్తామన్నారు. మండలాలకు ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉన్నత విలువలతో కూడిన మెరుగైన విద్య , మెరుగైన వైద్యం ,ఉద్యోగ ఉపాధి కల్పనలో బిఎస్పి పార్టీ ముందు ఉంటుందని అన్నారు.మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సొప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల అందరూ ఏకమై డాక్టర్ మదన్ కుమార్ ని గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలోడివిజన్ అధ్యక్షులు బుర్రి సాగర్ ,మాసాని రమేష్, జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్ భయ్యా షణ్ముఖి రమ, బయ్యా కిషోర్, ఝాన్సీ, యశ్వంత్ ,చందు , ఒంటేరు రాములు,రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష మందితో ప్రజా ఆశీర్వాద సభ...



**సభ సక్సెస్ కోసం పనులు ప్రారంభించిన పోచంపల్లి**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 19 (మేజర్ న్యూస్)
జిల్లా అభివృద్ధి ప్రదాత, ముఖ్యమంత్రి చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ, ములుగు ఎన్నికల ఇన్చార్జి పోచంపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రజా ఆశీర్వాద సభా పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈనెల 24న ములుగు కేంద్రంలోని తంగేడు గ్రౌండ్స్ లో నిర్వహించబోయే ముఖ్యమంత్రి ములుగు నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తదుపరి హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలాన్ని పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ లక్ష మంది తో ఈనెల 24న ముఖ్యమంత్రి కేసీఆర్ చే ములుగు నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించబోతున్నాం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని లక్ష మంది కూర్చునే విధంగా సీటింగ్ అరేంజ్మెంట్ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా పార్కింగ్ జరిగేలా చూస్తున్నామని ఎమ్మెల్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పీచైర్మన్ రెండు మండలాల ఎన్నికల ఇంచార్జ్ శ్రీ సాంబారి సమ్మారావు, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ నాలుగు మండలాల ఎన్నికల ఇంచార్జ్ శ్రీ మెట్టు శ్రీనివాస్, రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ చైర్మన్ మూడు మండలాల ఎన్నికల ఇంచార్జ్ శ్రీ వై సతీష్ రెడ్డి, ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..